కరెంట్ కోతలు
తప్పని తిప్పలు
- చిన్నపాటి గాలివానకే కట్‌కటా
- గంటల తరబడి సరఫరాలో అంతరాయం
- నిలిచిపోతున్న ఆన్‌లైన్ సేవలు

8

రాజకీయాల్లో మహిళలు రాణించాలి

- మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఆదర్శనీయం
- మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): మహిళలు రాజకీయాల్లో రాణించాలని, మహిళా శక్తిని మించినది ప్రపంచంలో ఏదీ లేదని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని ఆదర్శంగా తీసుకొని ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. పోచారం మున్సిపాలిటీ, కొర్రెములలోని చెరుకుబాలయ్య గార్డెన్‌లో మంగళవారం తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రియదర్శిని రైజ్ టు లీడ్-2025 ఉమెన్స్ కన్వెన్షన్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలు చట్టసభల్లో రాణించినప్పుడే సమానత్వం వచ్చినట్లు అన్నారు. కాంగ్రెస్ అంటేనే సామాజిక న్యాయం, మహిళా నాయకత్వమన్నారు. రానున్న కాలంలో మహిళలకు, యువతకు పెద్దపీట వేయడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. కేసీఆర్‌కు మహిళల పట్ల గౌరవం లేదన్నారు. మహిళ లకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తుంటే ఓర్వడం లేదన్నారు. కార్యక్రమంలో పట్నం సునీతామహేందర్‌రెడ్డి, జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్‌భాను, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేశ్ యాదవ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిరి శివచరణ్‌రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మకు అజయ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మంత్రి సీతక్క, పట్నం సునీతామహేందర్ రెడ్డి, తదితరులు

‘భూ భారతి’తో రైతులకు మేలు

కొత్త చట్టంతో భూసమస్యలకు చెక్

- డీసీసీ అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి
- అవగాహన సదస్సుకు హాజరైన కలెక్టర్ ప్రతీక్‌జైన్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, పక్కన కలెక్టర్ ప్రతీక్‌జైన్

పరిగి, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): రైతులకు పారదర్శంగా సేవలు అందించేందుకే భూ భారతి చట్టాన్ని తెచ్చామని, ఇది వారికి మరింత మేలు చేస్తుందని డీసీసీ అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పరిగి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో నూతన చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ అనాలోచితంగా తెచ్చిన ధరణి చట్టంతో రైతులు నానా ఇబ్బందులు పడ్డారన్నారు. అది దొరలు, భూస్వాములకు అనుకూలంగా ఉందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను రద్దు చేసి, రెవెన్యూ ఉద్యోగులను దొంగలుగా చిత్రీకరించిందని విమర్శించారు. ప్రజలకిచ్చిన హామీ మేరకే భూ భారతి చట్టాన్ని తెచ్చామన్నారు. భూ సమస్యలపై రైతుల్లో అభద్రతకు తావులేకుండా, జవాబుదారితనాన్ని పెంచేందుకే ఈ చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవిల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, నిషేధిత భూములు, ఆర్‌వోఆర్ తదితర మార్పులు, చేర్పులతో సేవలు సులభతరం అయిందని తెలిపారు.


సమస్యల పరిష్కారానికి వెసులుబాటు


కలెక్టర్ ప్రతీక్‌జైన్ మాట్లాడుతూ తాను కలెక్టర్‌గా బాధ్యత తీసుకున్న సమయంలో జిల్లాలో 15 వేల భూసమస్యల దరఖాస్తులు పెండింగ్‌లో ఉండేవన్నారు. తానే స్వయంగా పది వేల దరఖాస్తుల సమస్యలు పరిష్కరించానని చెప్పారు. మరో ఐదువేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. కొత్త చట్టంలో ప్రభుత్వం అనేక సమస్యల పరిష్కారానికి వెసులుబాటు కల్పించిందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, ఆర్డీవో వాసుచంద్ర, తహసీల్దార్ ఆనంద్‌రావు, ఏఎంసీ చైర్మన్ పరుశరాంరెడ్డి, పార్థసారథి, డీసీసీ ఉపాధ్యక్షుడు ఎం.లాల్‌కృష్ణప్రసాద్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యంగా..

జిల్లాలోని ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రభుత్వ పాఠశాలల్లో రోజురోజుకు విద్యా ప్రమాణాలు పడిపోతున్న నేపథ్యంలో వాటిని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా స్కూల్ అసిస్టెంట్లు, ఎస్‌జీటీలకు శిక్షణ ఇచ్చేందుకు రిసోర్స్ పర్సన్ల ఎంపిక కోసం దరఖాస్తులను స్వీకరించింది. రాష్ట్ర స్థాయిలో ఎంపికైన రిసోర్స్ పర్సన్ల జాబితా ప్రకటించగా, జిల్లాకు చెందిన నలుగురు ఉపాధ్యాయులు స్టేట్ రిసోర్స్ పర్సన్లు(ఎస్ఆర్‌పీ)గా ఎంపికయ్యారు. కాగా, జిల్లాలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చేందుకు జిల్లా స్థాయిలో రిసోర్స్ పర్సన్లను ఎంపిక చేయనున్నారు.





- కసరత్తు ప్రారంభించిన విద్యాశాఖ
- ఐదు రోజుల పాటు కొనసాగనున్న తరగతులు
- స్టేట్ రిసోర్స్ పర్సన్లుగా జిల్లా నుంచి నలుగురు ఉపాధ్యాయుల ఎంపిక
- జిల్లా స్థాయిలో ఇప్పటికే కమిటీలు ఏర్పాటు
- మే 5 నుంచి ఎస్ఆర్పీలకు శిక్షణ

జిల్లాలోని స్కూళ్ల వివరాలు

ప్రాథమిక	ప్రాథమికోన్నత
776	116
ఉన్నత	విద్యార్థులు
176	76,408
ఉపాధ్యాయులు	4,212

వికారాబాద్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లా రిసోర్స్ పర్సన్లను ఎంపిక చేసేందుకు జిల్లా స్థాయిలో ఇప్పటికే కమిటీలు ఏర్పాటు చేశారు. కలెక్టర్ చైర్మన్‌గా ఏర్పాటైన ఈ కమిటీలో కన్వీనర్‌గా డీఈవో, క్వాలిటీ కో-ఆర్డినేటర్‌గా డైట్ కళాశాల ప్రిన్సిపాల్, ముగ్గురు సబ్జెక్టు నిపుణులు ఉండనున్నారు. ప్రతి మండలం నుంచి ఒక్కో సబ్జెక్టులో ఇద్దరు ఎస్జీటీల చొప్పున, జిల్లా పరిధిలో స్కూల్ అసిస్టెంట్లను రిసోర్స్ పర్సన్లుగా ఎంపిక చేస్తారు. సబ్జెక్టు నైపుణ్యం, కమ్యూనికేషన్ ప్రజెంటేషన్, బోధనా నైపుణ్యం, డిజిటల్ టూల్స్ వినియోగిస్తూ విద్యా బోధన చేసే సబ్జెక్టు ఉపాధ్యాయులను రిసోర్స్ పర్సన్లుగా ఎంపిక చేస్తారు. అంతే కాకుండా ఇన్నోవేటివ్ ప్రాక్టీస్, ట్రైనింగ్ పద్ధతులపై అవగాహన ఉన్న వారికీ మరింత ప్రాధాన్యత ఇవ్వనున్నారు. జిల్లా స్థాయిలో ఎంపికయ్యే రిసోర్స్ పర్సన్ల(డీఆర్‌పీ)కు స్టేట్ రిసోర్స్ పర్సన్లు (ఎస్ఆర్‌పీ) శిక్షణ ఇవ్వనుండగా,

మిగతా 8వ పేజీలో...

సమాచారం

అనాథ పిల్లల వసతికి 1098కి కాల్ చేయండి

వికారాబాద్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎవరైనా 7 సంవత్సరాల నుంచి 18 ఏళ్లలోపు అనాథ పిల్లలు, ఇప్పటి వరకు హాస్టల్లో చదివి ఇప్పుడు వేసవి సెలవుల్లో వారి బంధువుల దగ్గర ఉండడానికి ఇబ్బంది పడితే వారు చైల్డ్ హెల్ప్ లైన్ 1098కి కాల్ చేస్తే వారికి బాల సదన్‌లో, ఇతర చైల్డ్‌కేర్ ఇన్స్టిట్యూట్స్‌లో ఉచితంగా భోజనం, వసతి కల్పించనున్నట్లు కలెక్టర్ ప్రతీక్‌జైన్ తెలిపారు. ఇతర వివరాల కోసం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ వెంకటేశం, డీసీపీవో శ్రీకాంత్, కోఆర్డినేటర్ కాంతరావు, జిల్లా సంక్షేమ అధికారి జయసుధను సంప్రదించాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.


డ్రాలో ఎంపిక చేసిన నంబర్‌ను చూపిస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

లాటరీ ద్వారా బార్ లైసెన్స్‌కు ఎంపిక

వికారాబాద్/కొడంగల్, ఏప్రిల్ 29 ఆంధ్రజ్యోతి): కొడంగల్ పట్టణంలో బార్ లైసెన్స్ టెండర్ కోసం 9 మంది దరఖాస్తు చేసుకున్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఆధ్వర్యంలో లాటరీ ద్వారా ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. కొడంగల్ బార్ లైసెన్స్‌ను సురేశ్ నాయక్(టోకెన్ నంబర్ 3) దక్కించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయ్‌భాస్కర్, అదనపు కలెక్టర్ సుధీర్, ఎక్సైజ్ అధికారులు తదిరతులు పాల్గొన్నారు.

పొగబెడుతున్నారు!

- బహిరంగ ప్రదేశాల్లో చెత్తకు నిప్పు
- మూసీ వంతెన వద్ద కమ్ముతున్న పొగ
- ఓఆర్ఆర్ ప్రయాణికులకు తప్పని కష్టాలు
- ఆందోళనలో రైతులు, గీత కార్మికులు
- వ్యాధుల బారిన పడుతున్న కొర్రెముల వాసులు

‘పోచారం’ చెత్తంతా కొర్రెములకు తరలింపు


కొర్రెముల వద్ద మూసీనది సమీపంలో తగలబడుతున్న చెత్త

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): బహిరంగ ప్రదేశాల్లో నిత్యం చెత్తను కాల్చడం వల్ల జరిగే వాయు కాలుష్యంతో జనాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నూతన హంగులతో నిర్మించిన డంపింగ్ యార్డులో చెత్తను వేయకుండా బహిరంగ ప్రదేశంలో పారబోసి కాల్చుతుండటంతో జనాలకు ఇబ్బందులు తప్పడం లేదు. పోచారం మున్సిపాలిటీ పరిధిలో సేకరించిన చెత్తను కొర్రెములలో డంప్ చేసి నిత్యం దాన్ని తగులబెడుతున్నారు. రోజుకు పదుల సంఖ్యలో ట్రాక్టర్లల్లో చెత్తను సేకరించి ఓఆర్ఆర్ సమీపంలోని మూసీనది వంతెన వద్ద దాదాపు రెండు ఎకరాల్లో చెత్తను ఇష్టారీతిని పారబోస్తున్నారు. దీంతో తీవ్ర దుర్వాసన,

మిగతా 8వ పేజీలో...

తీవ్ర దుర్వాసనతో ఇబ్బందులు



బహిరంగ ప్రదేశాల్లో చెత్తను కాల్చడం వల్ల తీవ్ర దుర్వాసన వస్తుంది. దీంతో సమీపంలో కల్లు తాగడానికి ఎవరూ రావడం లేదు. కల్లు అమ్ముడుపోక తీవ్రంగా నష్టపోతున్నాం. కమ్ముకుంటున్న పొగతో అనారోగ్యానికి గురవుతున్నాం. అధికారులు చెత్త తరలింపును నిలిపివేసి మమ్మల్ని ఆదుకోవాలి.

-సురేందర్ గౌడ్, కొర్రెముల వాసి



అకాలవర్షంతో అతలాకుతలం

- చౌదర్‌పల్లి, కొత్లాపూర్‌లో పిడుగులు
- పలు చోట్ల నేలరాలిన మామిడి కాయలు
- ఆందోళనలో రైతులు

7

ఎమ్మెల్యే బెదిరింపు.. ఫిర్యాదు

- ఇన్‌చార్జి మంత్రి, పోలీసులకు నవాబ్‌పేట కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు
- విచారణ చేస్తామన్న ఎస్ఐ

7


అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, స్పీకర్ ప్రసాద్‌కుమార్, చీఫ్‌విప్

రూ.5వేల కోట్ల పెట్టుబడి.. 25 వేల ఉద్యోగాలు

- రెండేళ్లలో మోమిన్‌పేట్ పారిశ్రామికవాడ అభివృద్ధి
- పారిశ్రామిక రంగంలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యం
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
- హాజరైన స్పీకర్ ప్రసాద్‌కుమార్, చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి

మోమిన్‌పేట్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): మోమిన్‌పేట్‌లో ఏర్పాటు చేసే పారిశ్రామికవాడలో రెండేళ్లలో రూ.5 వేల కోట్ల పెట్టుబడులను సాధించి 25 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం మోమిన్‌పేట్ మండలంలోని ఎన్కతల శివారులో ఏర్పాటు చేసిన పారిశ్రామికవాడలో రూ.44.30 కోట్లతో చేపట్టిన వివిధ మౌలిక సదుపాయాలు, అంతర్గత రోడ్ల నిర్మాణం పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఆయనతో

మిగతా 8వ పేజీలో...


సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎస్పీ నారాయణరెడ్డి

నిఘా నేత్రాలతో నేరాల అదుపు

మోమిన్‌పేట్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): సీసీ కెమెరాలతో నేరాలను అదుపు చేయొచ్చని వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మోమిన్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమన్నారు. గ్రామాల్లోనూ ప్రజలు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండల కేంద్ర కూడళ్ల, జన సమ్మర్థ ప్రాంతాలు, బస్టాండ్ పరిసరాల్లో సీసీ కెమెరాలను పెడితే అనుమానితుల సమాచార సేకరణకు ఉపయోగపడతాయన్నారు. కెమెరాల్లో నిక్షిప్తమైన ఎలాంటి సంఘటనలైనా పరిశోధించొచ్చని చెప్పారు. కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, మోమిన్‌పేట్ సీఐ జి.వెంకట్, ఎస్సై అరవింద్, సిబ్బంది పాల్గొన్నారు.

కులాల పేరుతో విడిపోవద్దు

కోట్‌పల్లి, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): కులాల పేరుతో విడిపోకుండా హిందువులంతా ఏకం కావాలని తెలంగాణ రాష్ట్ర సాధు పరిషత్ అధ్యక్షుడు శంకర్‌జీ స్వామి అన్నారు. మంగళవారం కోట్‌పల్లిలో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో సామాజిక సమరసత అభియాన్ రథయాత్రను నిర్వహించారు. హిందువులు పెద్దఎత్తున స్వాగతం పలికి ప్రధాన వీధుల్లో రథ యాత్ర సాగించారు. దామర్గిద్ అమ్మ భవానీ ఆశ్రమ పీఠాధిపతులు శంకర్‌జీ మాట్లాడుతూ హిందువులు కులాలపేరుతో విడిపోవడం వల్లే హిందూజాతికి ప్రమాదం ఏర్పడిందన్నారు. సెక్యులరిజం పేరిట కుహనా సెక్యులర్‌వాదులు ఇటీవల హిందుత్వంపై దాడి చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో శాంతానంద స్వామీజీ, విశ్వాత్మానంద, అభియాన్ సహ ప్రముఖ ధనుంజయ్, వీహెచ్‌పీ ప్రాంత ప్రముఖ్ మర్పల్లి రామిరెడ్డి, పాండురంగారెడ్డి, బిక్షమయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శంకర్‌జీ స్వామి

ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతాం

కడ్తాల్, ఏప్రిల్29(ఆంధ్రజ్యోతి): పేదల శ్రేయస్సుకు ప్రభుత్వం సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటోందని, ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. కడ్తాలలో మంగళవారం కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీకి ఎమ్మెల్యే, కలెక్టర్ నారాయణ రెడ్డి హాజరయ్యారు. ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ ముంతాజ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వై.గీతనర్సింహ, వైస్‌చైర్మన్ భాస్కర్‌రెడ్డి, డీసీసీ అధికారప్రతినిది శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి 57 మందికి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదింటి ఆడ బిడ్డల పెళ్లిళ్లకు కల్యాణలక్ష్మి పథకం ఎంతో తోడ్పాటు అందిస్తోందన్నారు. పోర్త్ సిటీ ఏర్పాటుతో కడ్తాల ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటై యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి బాలాజీసింగ్, చేగూరి వెంకటేశ్, బిచ్యానాయక్, బిక్య, చందోజీ, జహంగిర్, బిక్షపతి, వేణుగోపాల్, మల్లేశ్, సురేందర్‌రెడ్డి, జంగారెడ్డి, రామకృష్ణ, నరేందర్, శంకర్, అశోక్, షాబుద్దీన్, రవి, మల్లేశ్‌గౌడ్, కరుణాకర్, బాల్‌రాజ్, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఆమనగల్లు: ఆమనగల్లు, కడ్తాల, మాడ్గుల, తలకొండపల్లి మండలాలకు చెందిన 32 మందికి రూ.5.1లక్షలు విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే నారాయణ రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ బి.కిషన్‌రెడ్డి, నూదిని కొండల్‌రెడ్డి, బొజ్జ సాయిరెడ్డి, రమేశ్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, బాబ, టి.రామకృష్ణ, శ్రీను, సురేందర్‌రెడ్డి, అంజన్‌రెడ్డి, విజయ్‌రాథోడ్, అనంతరెడ్డి పాల్గొన్నారు.


ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని సన్మానిస్తున్న బార్ అసోసియేషన్ చైర్మన్ యాదిలాల్, సభ్యులు

జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు నూతన భవనాల నిర్మాణం

ఆమనగల్లు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు స్థలాన్ని కేటాయించి భవనాల నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కె.నారాయణరెడ్డి అన్నారు. న్యాయవాదులకు, ప్రజలకు మెరుగైన వసతులతో భవనాల నిర్మాణం చేస్తామని చెప్పారు. ఆమనగల్లు బార్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు మంగళవారం అసోసియేషన్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. బార్ చైర్మన్ అండె కార్ యాదిలాల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అసోసియేషన్ నూతన చైర్మన్‌గా ఎన్నికైన యాదిలాల్‌ను ఎమ్మెల్యే సైతం సత్కరించారు. ప్రస్తుతం కోర్టు నిర్వహిస్తున్న మండల పరిషత్ భవనాలు పాతవని, స్థలాన్ని కేటాయించి నూతన భవనాలను నిర్మించాలని, సబ్ కోర్టు ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని వినతిపత్రమిచ్చారు. అనువైన స్థలంలో భవనాల నిర్మాణానికి చర్యలు చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కొత్త భవనాలు నిర్మాణం వరకు ప్రస్తుత భవనాల్లో వసతులు కల్పిస్తామని చెప్పారు. న్యాయ వ్యవస్థలపై న్యాయవాదులు ప్రజలకు అవగాన కల్పించాలని కోరారు. పేదలకు ఉచితంగా న్యాయసేవలందించాలని సూచించారు. న్యాయవాదులు పేదలకు సేవలందిస్తుండడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు లక్ష్మణశర్మ, ఎం.జగన్, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దుడ్డు ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు ఎ.రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి విజయ్‌కుమార్, కోశాధికారి కృష్ణ, లైబ్రేరియన్ వసుపుల మల్లేశ్, క్రీడా సాంస్కృతిక కార్యదర్శి శేఖర్, న్యాయవాదులు గణేశ్, సంతోష్, శేఖర్, దేవేందర్, శ్రీనివాస్, నరేందర్, శిరీష్, మహేశ్, శివ, ధర్మేందర్, పీసీసీ సభ్యుడు బాలాజీ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

కార్ అండ్ బైక్ రేస్ విజేతకు బహుమతి అందజేత

ఆమనగల్లు, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): ఆంధ్రజ్యోతి నిర్వహించిన కార్ అండ్ బైక్ రేస్ లక్కీ డ్రాలో బహుమతి గెల్చుకున్న పాఠకుడికి మంగళవారం ఆమనగల్లులో బహుమతి అందజేశారు. రంగారెడ్డి జిల్లాలో 8మంది పాఠకులు కన్సోలేషన్ బహుమతులు గెలిచారు. వారిలో ఆమనగల్లుకు చెందిన దూసకంటి ఆంజనేయులు ఉన్నారు. ఆయనకు ఆంధ్రజ్యోతి ఎస్ఆర్ వెంకటేశ్, ఆమనగల్లు ఆర్‌సీ ఇన్‌చార్జి రమణారెడ్డిలు బహుమతి అందజేశారు. పదేళ్లుగా తాను ఆంధ్రజ్యోతి దినపత్రిక పాఠకుడినని ఆంజనేయులు తెలిపారు.


ఆంజనేయులుకు బహుమతి అందజేస్తున్న రమణారెడ్డి, వెంకటేశ్ ◄

ఫ్యూచర్ సిటీ నిర్మాణంతో
మహా నగరంగా మహేశ్వరం

మహేశ్వరం, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): ప్రపంచంలోని మహానగరాలకు దీటుగా ఆవిర్భవించనున్న ఫ్యూచర్ సిటీతో మహేశ్వరం కూడా మహానగరంగా మారుతుందని మహేశ్వరం కాంగ్రెస్ ఇన్‌చార్జి కె.లక్ష్మారెడ్డి అన్నారు. ఫ్యూచర్‌సిటీ మ్యాప్‌ను మంగళవారం పరిశీలించిన ఆయన మాట్లాడుతూ.. దేశానికే ఐకానిక్ సిటీగా ఫ్యూచర్‌సిటీ రూపుదాల్చనుందన్నారు. 300ఫీట్ల రోడ్డు నిర్మిస్తామని, దేశవిదేశాల సంస్థలు ఇక్కడ నెలకొల్పుతారని చెప్పారు. మహేశ్వరం, కందుకూరు ప్రాంతాలు అత్యాధునికంగా అభివృద్ధి చెందుతాయన్నారు. ఫ్యూచర్‌సిటీ రాకతో ఇక్కడి భూముల ధరలకు రెక్కలొచ్చాయని, కోకాపేటను తలదన్నేలా భూముల ధరలు ఆకాశాన్నంటుతాయన్నారు. ఫ్యూచర్‌సిటీలో స్కిల్ యూనివర్సిటీ పనులు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. త్వరలోనే మరిన్ని సంస్థలు నిర్మాణాలు ప్రారంభిస్తాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఎవరేమన్నా హామీలన్నీ నెరవేరుస్తామన్నారు.


ఫ్యూచర్ సిటీ మ్యాప్‌ను పరిశీలిస్తున్న కేఎల్లార్

మే డేను విజయవంతం చేయాలి

షాద్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): కార్మికులు పోరాడి సాధించుకున్న మే డే దినోత్సవాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎన్.రాజు పిలుపునిచ్చారు. సోమవారం మే డే వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. రాజు మాట్లాడుతూ.. కార్మిక హక్కులు, డిమాండ్ల సాధనకు సంఘాలకతీతంగా కార్మికులంతా మే డేలో పాల్గొనాలని కోరారు. శ్రీనునాయక్, యాదయ్య, రాజు, జంగయ్య, అంజమ్మ, శంకరయ్య, కుమార్ పాల్గొన్నారు. అలాగే మే డేలో విజయవంతం చేయాలని కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు పినపాక ప్రభాకర్‌రావు పిలుపునిచ్చారు.



పంచాయతీ కార్యదర్శిని సత్కరిస్తున్న మంత్రి సీతక్క, లోకేశ్‌కుమార్

అధికారులను సత్కరించిన మంత్రి

యాచారం, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పనులుచేస్తే సత్కారాలు, అభినందనలు వస్తాయని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మండలంలోని మాల్ పంచాయతీ రాష్ట్రంలోనే ఉత్తమ పంచాయతీగా ఎంపికై ప్రధానమంత్రి నుంచి ఆత్మ నిర్భర్ అవార్డు అందుకుంది. ఈ నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శి వైవీ.రాజు, ఎంపీడీవో నరేందర్‌రెడ్డి, ఎంపీవో శ్రీలతలను మంత్రి సోమవారం హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో సత్కరించారు. 'మాల్ పంచాయతీకి కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.కోటి వచ్చేందుకు కారకులైన మీ కృషి అభినందనీయం.' అని మంత్రి వారితో అన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేశ్‌కుమార్, డీపీవో సురేష్‌మోహన్, డీఎల్‌పీవో సాధన పాల్గొన్నారు.

పహల్గాంలో ఉగ్రదాడి బాధాకరం

కొడంగల్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి బాధాకరమని సీపీఐ నియోజకవర్గ నాయకుడు సురేశ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్, అంబేడ్కర్ సంఘాల నియోజకవర్గ అధ్యక్షుడు రమేశ్‌బాబు అన్నారు. మంగళవారం రాత్రి కొడంగల్‌లో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. వారు మాట్లాడుతూ .. ఉగ్రదాడులతో చాలా దేశాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే ఏ దేశం కూడా మనుగడ సాధించలేదన్నారు. అమాయకులను చంపడం హేయమైన చర్య అన్నారు. దాడికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టి.సాయిలు, షాకీర్, అశ్వాక్, మాసాని వెంకటయ్య, హకీం, బాబ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

తాండూరు రూరల్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): రైతులు ధాన్యాన్ని గోనూరు కొనుగోలు కేంద్రానికి తెచ్చి విక్రయించుకోవాలని డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్‌గౌడ్, తాండూరు ఏఎంసీ చైర్మన్ బాల్‌రెడ్డి సూచించారు. మంగళవారం గోనూరులో డీసీఎంఎస్ బ్రాంచ్ మేనేజర్ సలాం పాషా ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ నర్సిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జర్నె నాగప్ప, డైరెక్టర్లు ఉదయభాస్కర్‌రెడ్డి, కరీం, డీసీఎంఎస్ ఇన్‌చార్జి సలీం పాషా, నాయకుడు వడ్డె శ్రీనివాస్, రైతులు హరినాథ్‌రెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్, డీలర్ మల్లేశ్, సతీష్, వెంకటరాజ్ పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ సభ సక్సెస్‌ను ఓర్వడంలేదు'

తాండూరురూరల్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ రజతోత్సవ సభకు లక్షల్లో తరలొచ్చిన జనాన్ని చూసి కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోవడం లేదని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజుగౌడ్ అన్నారు. మంగళవారం తాండూరులోని మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి నివాసంలో విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవంపై మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. కేసీఆర్ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారన్నారు. కాంగ్రెస్, బీజేపీని నమ్మేస్థితిలో ప్రజలు లేరని, మళ్లీ పాలనలోకి వచ్చేది బీఆర్ఎస్సే అన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, నర్సిరెడ్డి, కోహీర్ శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సలీం పాల్గొన్నారు.

మొక్కల పెంపకంపై శ్రద్ధపెట్టాలి

యాచారం, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): నర్సరీల్లో మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపీడీవో జి.నరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మేడిపల్లిలో హరితహారం నర్సరీని తనిఖీ చేశారు. నర్సరీల్లో విష సర్పాలుంటాయని.. జాగ్రత్తలు పాటిస్తూ మొక్కలకు నీరు పెట్టాలన్నారు. వానాకాలంలో మండలంలో లక్షకుపైగా మొక్కలు పెంచాలని కార్యదర్శికి సూచించారు. ఆయనతో ఏపీవో లింగయ్య ఉన్నారు.



వాటర్ ట్యాంకర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మె శ్రీలతాసత్యనారాయణ

ఉత్సవాలకు ఉచిత నీటి సరఫరా

కొత్తూర్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): మండల పరిధి ఎస్‌బీపల్లిలో ఈ నెల 30వ తేదీ నుంచి మే 8 వరకు జరిగే బీరప్ప స్వామి ఉత్సవాలకు ఉచితంగా మంచినీటి సరఫరా చేసేందుకు కొత్తూర్ మాజీ జడ్పీటీసీ ఎమ్మె శ్రీలతసత్యనారాయణ ముందుకొచ్చి తన ఉదారతను చాటుకున్నారు. 10రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా వేసవిని దృష్టిలో పెట్టుకొని భక్తులకు మంచినీటిని సరఫరా చేసేందుకు మాజీ జడ్పీటీసీ నిర్ణయించారు. వాటర్ ట్యాంకర్‌ను సోమవారం వారు ప్రారంభించారు. కార్యక్రమంలో కురమ సంఘం అధ్యక్షుడు ఎమ్మె అజయ్, నాయకులు పాండు, కడాల శ్రీశైలం, కృష్ణయ్య, ఆంజనేయులు, రాఘవేందర్, అంబటి నర్సింహ, ఎమ్మె నర్సింహ, మహేందర్‌రెడ్డి, కుమార్, పాండు, రమేష్, కుమార్, కుమార్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

వుషూ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

కొత్తూర్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): వుషూ పోటీల్లో కొత్తూర్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. సిరిసిల్ల జిల్లాలో మూడు రోజులు నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల జూనియర్ క్యాటగిరీలో మహ్మద్ ముకిమ్ గోల్డ్ మెడల్, వీరమోని నిఖిల్ సిల్వర్, మహ్మద్ గఫ్ఫార్ సిల్వర్, డి.శ్రేయణ్ బ్రోంజ్ మెడల్ సాధించారని ఈగల్ కుంగ్‌ఫూ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ మాస్టర్ హాజీ మంగళవారం తెలిపారు. మెడళ్లు గెల్చిన విద్యార్థులను రాష్ట్ర అధ్యక్షుడు ప్రేమ్‌రాజ్, కార్యదర్శి అబ్దుల్ ఒమర్, జాయింట్ సెక్రటరీ వేముల సతీష్, సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రవితేజ, కార్యదర్శి అఖిల, జావిద్‌ఖాన్, రాజుయాదవ్ అభినందించారని తెలిపారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న జిమ్స్ వైద్యులు

వైద్య శిబిరం విజయవంతం

కేశంపేట, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): జిమ్స్ ఆసుపత్రి, మైత్రీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరం విజయవంతమైంది. వేముల్‌నర్వలోని మదర్స్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల ఆవరణలో మంగళవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జిమ్స్ వైద్యులు రఘునందన్ బృందం 128మందికి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందుల అందించారు. 12 మంది వివిధ రకాల జబ్బులతో బాధపడుతున్నారని గుర్తించి వారికి చికిత్స కోసం పాల్మాకులలోని జిమ్స్ ఆసుపత్రికి తరలించారు. కార్యక్రమంలో వైద్యులు మృదుల, సల్మాన్, నాయుడు, సురేష్‌గౌడ్, కార్యదర్శి ప్రసన్నలక్ష్మి, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బెదిరింపు.. ఫిర్యాదు

» ఇన్‌చార్జి మంత్రి, పోలీసులకు నవాబ్‌పేట కాంగ్రెస్ నాయకుల కంప్లైంట్



ఎమ్మెల్యేపై పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న నవాబ్‌పేట మండల కాంగ్రెస్ నాయకులు

నవాబ్‌పేట/వికారాబాద్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : దుర్భాలాడుతూ.. అంతు చూస్తానంటూ బెదిరింపులకు గురిచేసిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యపై చర్యలు తీసుకోవాలని నవాబ్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, ఆర్కతల తలారి శేఖర్, నవాబ్‌పేట మీనపల్లి శివప్రసాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈనెల 28న నవాబ్‌పేట మండలంలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో పాల్గొన్న సమయంలో 'మాకు ఎమ్మెల్యే ఫోన్ చేసి.. మీ పదవులు పోతాయి, గ్రూపుల్లో ఏమేమో పోస్టులు పెడుతున్నారంటూ దుర్భాషలాడుతూ మీ అంతు చూస్తానంటూ బెదిరించారు. ఆయన వల్ల మాకు ప్రాణహాని ఉంది' అంటూ వారు తమ ఫిర్యాదులో పోలీసుల దృష్టికి తీసుకువచ్చారు. కాగా, దుర్భాషలాడి, బెదిరించడం ఎంత వరకు సమంజమని అడిగితే తనను కూడా అంతు చూస్తానంటూ బెదిరించారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా, చేవెళ్ల ఎమ్మెల్యేపైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులు వచ్చాయని, విచారణ చేపడుతున్నామని నవాబ్‌పేట్ ఎస్ఐ అరుణ్‌కుమార్ 'ఆంధ్రజ్యోతి'తో స్పష్టం చేశారు.

ఇన్‌చార్జి మంత్రి దృష్టికి పంచాయితీ

అనంతరం వారు ఈ విషయంపై ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ఫిర్యాదు చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసానికి వెళ్లి ఆయనకు ఫిర్యాదు అందజేశారు. తన దృష్టికి వచ్చిన ఫిర్యాదుపై స్పందించిన మంత్రి ఈ విషయమై చేవెళ్ల ఎమ్మెల్యేతో మాట్లాడతానని హామీ ఇచ్చినట్లు తెలిసింది. కాగా, ఈ విషయాన్ని అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్, శాసన మండలి చీఫ్ విప్ డాక్టర్ మహేందర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డిలకు కూడా వారు ఫిర్యాదు చేశారు. వారి వెంట కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, ఆనందం, సంగమేష్, సదానంద్, లక్ష్మణ్, నందు, రాములు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకుడిని ఎమ్మెల్యే తిట్టిన మాటలు సోషల్ మీడియాలో వైరలయ్యాయి.

ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే..

» రోడ్డు విస్తరణ పనులకు బ్రేక్



ఎన్జీటీ కోర్టు కాపీని చూపుతున్న పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి

చేవెళ్ల, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్-బీజాపూర్ రోడ్డు విస్తరణ పనుల నిర్వహణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్లలోని పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీస్ అకాడమీ నుంచి మన్నెగూడ వరకు హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి విస్తరణ పనులను పూర్తిచేయాలనే ఆలోచన కాంగ్రెస్, బీజేపీ పాలకులను లేదన్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే రోడ్డు పనులు ముందుకు సాగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేషనల్ హైవే అధికారులు, ఆర్అండ్‌బీ శాఖ అధికారులు, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీ, ఎమ్మెల్యేలు రోడ్డు పనులు జరుగుతున్నాయని అబద్ధాలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఎన్జీటీ కోర్టుకు అధికారులు తప్పుడు నివేదిక పంపడంతో రోడ్డు విస్తరణ పనులు నిలిపివేయాలని ట్రిబ్యునల్ కోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించిందని తెలిపారు. అవసరమైతే రోడ్డు అలైన్మెంట్ మార్చాలని సూచించిందని చెప్పారు. అసెంబ్లీలో మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి హైదరాబాద్-బీజాపూర్ రోడ్డు విస్తరణపై అడిగిన ప్రశ్నకు రాష్ట్ర ఆర్అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బీజాపూర్ రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయని, కోర్టుతీర్పు అయిపోయిందని అబద్ధం చెప్పారని గుర్తుచేశారు. హైవే విస్తరణ పనులు పూర్తిచేసే బాధ్యత సీఎం రేవంత్‌రెడ్డి తీసుకోవాలని కోరారు. రోడ్డు పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా ఉన్నాయన్నారు. ఎంతో రద్దీగా ఉండే కీలకమైన ఈ రోడ్డు విస్తరణకు నోచుకోక నిత్యం ఏదో ఒకచోట ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. ఇప్పటికే చాలా మంది ప్రాణాలు కోల్పోయారని, అయినా ప్రభుత్వానికి పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పి.ప్రభాకర్, నాయకులు మాధవగౌడ్, తులసి రాజు, ఎల్లయ్య, విగ్నేష్‌గౌడ్, వై.కృష్ణ, వెంకటేశ్, చంద్రశేఖర్, ప్రభాకర్‌రెడ్డి, సీహెచ్.వెంకటేశ్, శేరి రాజు, రాంప్రసాద్, అబ్దుల్ ఘనీ, వెంకటేశ్, మాణిక్యరెడ్డి, నరేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

సీఎం, మంత్రులను కలిసిన నాయకులు

బొంరాస్‌పేట్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): బొంరాస్‌పేట్‌లో వ్యవసాయ కళాశాల ఏర్పాటు కోసం బొంరాస్‌పేట్ మండల కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, భట్టి విక్రమార్కలను కలిశారు. మంగళవారం హైదరాబాద్‌లో సీఎం, మంత్రులను వారు కలిసి బొంరాస్‌పేట్‌లో వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు మంత్రులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, ప్యాక్స్ చైర్మన్ జయకృష్ణ, రాంచంద్రారెడ్డి, దేశ్యానాయక్, నర్సిములునాయుడు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

కొత్తూర్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): రానున్నా స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజ్‌భూపాల్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఇన్ముల్‌నర్వలో బీజేపీ మండల అధ్యక్షుడు అత్తాపురం మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి రాజ్‌భూపాల్‌గౌడ్, రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, అందె బాబయ్యలు హాజరై మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రతి ఇంటికి తెలియజేయాలన్నారు. హామీలను నేరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌గౌడ్, బావండ్ల మాణిక్యం, అశోక్‌గౌడ్, మంగలి రమేష్ కుమార్ పాల్గొన్నారు.

భూ భారతితో సమస్యల పరిష్కారం



భూ భారతి సదస్సులో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

దోమ/చౌడాపూర్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి నూతన చట్టం ద్వారా భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. మంగళవారం దోమలోని రైతు వేదికలో భూ భారతిపై రైతులకు అవగాహన కల్పించారు. పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. జూన్ 2నుంచి రాష్ట్రంలో నూతన చట్టం అమల్లోకి వస్తుందన్నారు. కాస్తు కాలం నమోదు, సాదాబైనామాలు, 13బీ, భూ సమస్యలపై అప్పీలు చేసుకునేందుకు రెండంచెల విధానం, సర్వే మ్యాప్ అనంతరం రిజిస్ట్రేషన్, విరాసత్, మ్యుటేషన్ వాటిపై గ్రామ స్థాయిలో స్థాయిలో విచారణ చేసి కావాల్సినమార్పులు, చేర్పులను చేస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ పురుషోత్తం, ఎంపీడీవో గమ్యా, ఏవో ప్రభాకర్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, నాయకులు రాఘవేందర్‌రెడ్డి, వెంకటయ్య, వివిధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు. చౌడాపూర్ తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో భూ భారతి చట్టంపై అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ రైతులకు అవగాహన కల్పించారు. రైతులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా భూ సమస్యలు పరిష్కరించేలా కొత్త చట్టం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రభు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అశోక్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ బీఎస్.ఆంజనేయులు, వైస్‌చైర్మన్ రామ్మోహన్‌శర్మ, నాగరాజు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదలకు వరం

కులకచర్ల: కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదలకు వరం వంటివని అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. కులకచర్ల రైతు వేదికలో 40మందికి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఒసైటీ చైర్మన్ కనకం మొగులయ్య, డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి, తహసీల్దార్ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

అకాలవర్షంతో అతలాకుతలం

» చౌదర్‌పల్లి, కొత్లాపూర్‌లలో పిడుగులు

బొంరాస్‌పేట్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి):జిల్లా వ్యాప్తంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండ తీవ్రతతో జనాలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. మంగళవారం సాయంత్రం పలుచోట్ల ఆకాశం ఒక్కసారిగా మేఘావృతమై ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ అకాల వర్షంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. బొంరాస్‌పేట్ మండల కేంద్రంతో పాటు మదన్‌పల్లి, బురాన్‌పూర్, దుప్‌చర్ల, మహంతీపూర్ గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లిన రైతులు అకాల వర్షాలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చౌదర్‌పల్లి గ్రామంలో పిడుగుపాటుకు రైతు కనిగేరి నర్సిములుకు చెందిన గేదె మృతి చెందింది.



రాలిన మామిడిని చూసి బోరుమంటున్న రైతులు బాసిద్

కొత్లాపూర్‌లో ఈత చెట్టుపై పడిన పిడుగు

తాండూరురూరల్: తాండూరు మండల పరిధిలో మంగళవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో ఈదురుగాలులు వీచాయి. ఆ సమయంలో కొత్లాపూర్ గ్రామంలో ఈత చెట్టుపై పిడుగు పడి నిప్పంటుకుంది. ఆ సమీపంలోని వెంకటప్ప అనే మేకల కాపరి చేతికి స్వల్ప గాయాలయ్యాయి.

పూడూరులో రాలిన మామిడి

పూడూరు: పూడూరు మండలంలో సాయంత్రం ఒక్కసారిగా ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో మామిడి తోటలో కాయలన్నీ నేలరాలిపోయాయి. పలు మామిడి చెట్లు వేళ్లతో సహా విరిగిపోయాయి.



నాగారం మున్సిపాలిటీ రాంపల్లిలో కురుస్తున్న వర్షం

యంనంపేట్, రాపల్లిలో భారీ వర్షం

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్, పోచారం, నాగారం మున్సిపాలిటీల పరిధిలో మంగళవారం సాయంత్రం మోస్తారు వర్షం కురిసింది. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని యంనంపేట్, నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లిలో భారీ వర్షం కురిసింది.



మల్కాపూర్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

చేవెళ్ల, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు చింపుల సత్యనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్ల మండలం మల్కాపూర్‌లో రూ.10లక్షలతో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు పనులను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దశలవారీగా నిధులు కేటాయిస్తుందన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల, ముడిమ్యాల్ సొసైటీల చైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్‌చైర్మన్ బి.రాములు, చేవెళ్ల మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకులు రవీందర్‌రెడ్డి, బల్వంతరెడ్డి, కృష్ణారెడ్డి, రవీందర్, ఎన్.గోపాల్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మల్లారెడ్డి, మోసిన్, నరేందర్‌గౌడ్, శివరాజ్, జంగయ్య, నయీమ్, రాజు, రమేశ్, రాజశేఖర్, దర్శన్, శివ, మధుసూదన్‌గుప్తా, యాదిరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



కులకచర్ల మండల కమిటీ సభ్యులతో కరణం ప్రహ్లాద్‌రావు

స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

కులకచర్ల, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు కరణం ప్రహ్లాద్‌రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పార్టీ పూర్తి స్థాయి మండల కమిటీలను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలన్నారు. పార్టీ మండల కమిటీ ఇన్‌చార్జిలుగా హనుమంతు, నరేశ్, వెంకటేశ్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా ఆంజనేయులు, రాజు, వెంకట్‌రెడ్డి, రాంచంద్రయ్య, కార్యదర్శులుగా రామకృష్ణ, మల్లేశం, నర్సింహులు, విజయలక్ష్మి, ప్రవీణ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు అంజిలయ్య, మహిపాల్, భీమయ్య, కర్ణ, చంద్రలింగం, మల్లేశ్ పాల్గొన్నారు.

గ్రీన్ చాలెంజ్‌లో భాగస్వాములు కావాలి



కీసరలో మొక్క నాటుతున్న మాధురి

కీసర, ఏప్రిల్29(ఆంధ్రజ్యోతి): గ్రీన్ చాలెంజ్‌లో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని హరితసేన రాష్ట్ర అధ్యక్షురాలు నాయకపు మాధురి అన్నారు. ఈ మేరకు మాజీ ఎంపీ సంతోష్‌కుమార్ పిలుపు మేరకు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో హరితసేన ద్వారా మొక్కలు నాటుతున్నామన్నారు. ఇందులో భాగంగా తన పుట్టిన రోజును పురస్కరించుకొని మంగళవారం కీసర సీతారామచంద్రస్వామి ఆలయం వద్ద మహిళలతో కలిసి మొక్కలు నాటినట్టు చెప్పారు.

ప్రహరీ కూల్చివేత.. పోలీసుల రంగప్రవేశం



తాండూరు సెయింట్ మార్క్స్ హైస్కూల్ వద్ద గుమిగూడిన స్థానికులు

తాండూరు, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): తాండూరులోని సెయింట్ మార్క్స్ హైస్కూల్ సమీపంలోని సర్వే నంబర్ 128లోని 26 గుంటల స్థలం వివాదాస్పదంగా మారింది. గతంలో ఈ స్థలానికి సంబంధించి బిచ్చాల చిన్న రాములు తన 11 ఎకరాల్లో 26 గుంటలు మినహాయించి మిగతా భూమిని సెయింట్ మార్క్స్ హైస్కూల్‌కు విక్రయించాడు. 2022లో 26 గుంటల స్థలాన్ని పటేల్ ప్రవీణ్‌కుమార్‌కు అమ్మారు. అప్పట్లోనే ఆయన ప్రహరీ నిర్మించుకున్నాడు. ఆ ప్రహరీని సెయింట్ మార్క్స్ హైస్కూల్‌కు చెందిన వ్యక్తులు కూల్చి వేయడంతో ప్రిన్సిపాల్ ఆరోగ్యరెడ్డిపై పటేల్ ప్రవీణ్ ఫిర్యాదు చేశాడు. ఈ వివాదం కోర్టులో కొనసాగుతుండగానే సెయింట్ మార్క్స్ హైస్కూల్‌కు చెందిన వ్యక్తులు ప్రహరీని మంగళవారం కూల్చి వేశారు. దీంతో కొద్దిసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. సెయింట్ మార్క్స్ హైస్కూల్ ప్రతినిధులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు అక్కడికి చేరుకొని వివాదాన్ని గొడవను నిలువరించారు.

బసవ జయంతిని విజయవంతం చేయాలి

వికారాబాద్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఈనెల 30న నిర్వహించే మహాత్మా బసవేశ్వరుడి జయంతి వేడుకలకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వీరశైవ సమాజం అధ్యక్షుడు అప్ప విజయకుమార్ కోరారు. బుధవారం ఉదయం 7.30 గంటలకు ఆలంపల్లి కెంపిన మఠంలో పీఠాధిపతి చెన్నబసవప్రభు మహాస్వామి ఆధ్వర్యంలో బసవేశ్వరుడికి ప్రత్యేక పూజలు, 8 గంటలకు బీటీఎస్ కాలనీలో, 8.30కు బసవేశ్వర చౌక్, అనంతరం 9.30 గంటలకు ఎన్నేపల్లిలోని శ్రీజగజ్యోతి బసవేశ్వర విద్యా సంస్థ ఆవరణలో పూజలు ఉంటాయన్నారు. మధ్యాహ్నం కొత్త గంజ్‌లో అన్నప్రసాద వితరణ, సాయంత్రం 5 గంటలకు శ్రీమల్లికార్జున భవనంలో అక్క మహాదేవి మహిళా విభాగం ఆధ్వర్యంలో బసవ డోలారోహణం, 6 గంటలకు శోభాయాత్ర, రాత్రి 9 గంటలకు అన్న ప్రసాద వితరణతో వేడుకలు ముగుస్తాయని పేర్కొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో రక్తదానం

తాండూరు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకుడు చంద్రశేఖర్ ముదిరాజ్ జన్మదినం సందర్భంగా మంగళవారం పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం మాతా శిశు ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రక్తమైసమ్మ గుడి దగ్గర అన్నదానం చేశారు. కార్యక్రమంలో నాయకులు సురేందర్ ముదిరాజ్, బాల్‌రాజ్, క్రాంతి కుమార్, అంజాద్ పాల్గొన్నారు.

'జన జాతర'ను విజయవంతం చేయాలి

తాండూరు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): తాండూరులో బుధవారం నిర్వహించతలపెట్టిన పూలే అంబేడ్కర్ జన జాతర సభను విజయవంతం చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య పిలుపునిచ్చారు. మంగళవారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు.

కరెంట్ కోతలు.. తప్పని తిప్పలు

- చిన్నపాటి గాలివాన వచ్చినా కరెంట్ కట్
- గంటల తరబడి సరఫరాలో అంతరాయం
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు, వ్యాపారస్తులు
- నిలిచిపోతున్న ఆన్‌లైన్ సేవలు




బార్వాద్‌లోని విద్యుత్ సబ్ స్టేషన్, అన్నసాగర్‌లో గాలివానకు విద్యుత్ వైర్‌పై పడిన చెట్లను తొలగిస్తున్న సిబ్బంది(ఫైల్)

కోట్‌పల్లి, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): కరెంట్ కోతలతో జనం అవస్థలు పడుతున్నారు. గంటల తరబడి విద్యుత్ సరఫరాలో కోతలు విధిస్తుండడంతో జనాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అసలే వేసవి కరెంట్ లేక ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. తాండూరు 220 కేవీ నుంచి కోట్‌పల్లి, బార్వాద్ వైపు 36 కిలోమీటర్ల దూరం. పెద్దేముల్ నుంచి తొర్మామిడివైపు ఉన్న అన్ని సబ్ స్టేషన్లకు ఇక్కడి నుంచే విద్యుత్ సరఫరా అవుతుంది. ఈ దూరంలో దాదాపు 700 నుంచి 800 వరకు విద్యుత్ స్తంభాలు ఉంటాయి. చిన్నపాటి గాలివాన వచ్చినా విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. దూరం కారణంగా మధ్యలో ఎక్కడ సమస్య వచ్చినా తాండూర్ నుంచి చివరి వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నారు.

దూరంతో వచ్చిన తంటా..

నియోజకవర్గం వికారాబాద్ అయినప్పటికీ తాండూర్ నుంచి సరఫరా అవుతుండడంతో దూరం ఎక్కువై సమస్యలు తలెత్తుతున్నాయి. దీంతో రైతులు, ప్రజలు, వ్యాపారులు, ఆన్‌లైన్ సేవల నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి సమస్య వచ్చినా గంటల తరబడి విద్యుత్ సరఫరాలతో అంతరాయం ఏర్పడుతుంది. 220 కేవీ నుంచి మధ్యలో ఎక్కడైనా 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మిస్తే దూరం తగ్గి భారం తగ్గుతుంది. దీనిని అధికారులు గుర్తించి గుర్తించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో నిరంతరం కొనసాగిన విద్యుత్ సరఫరా ప్రస్తుత ప్రభుత్వంలో చిన్నపాటి అంతరాయానికి కూడా గంటల తరబడి నిలిచిపోవడంపై వినియోగదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారులు సమస్యలను ముందుగా గుర్తించకపోవడంతోనే నిత్యం విద్యుత్ సమస్యలు తలెత్తుతున్నాయని ఆరోపిస్తున్నారు.

కరెంట్ కట్‌కు కారణాలెన్నో..

విద్యుత్ వినియోగానికి అనుగుణంగా సరిపడా సబ్ స్టేషన్లు లేవు. సింగిల్ లైన్, విద్యుత్ వైర్ల కింద ఉన్న చెట్లను అక్కడక్కడ తొలగించకపోవడం, పాత విద్యుత్ స్తంభాలను మార్చకపోవడం, వేలాడుతున్న విద్యుత్ వైర్లను సరిచేయకపోవడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకొని విద్యుత్ సమస్యను పరిష్కారించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

నిరంతర విద్యుత్ ఇవ్వాలి



చిన్నపాటి గాలివాన వచ్చినా కరెంట్ పోతోంది. ప్రస్తుతం ఏపని జరగాలన్నా కరెంట్ తప్పనిసరి. అలాంటిది మాటిమాటికి కరెంట్ పోతే పనులెట్లా చేసుకోవాలి. వర్షం వచ్చినప్పుడు గంటల తరబడి కరెంట్ కట్ చేస్తున్నారు. అధికారులు సమస్యను గుర్తించి నిరంతర విద్యుత్‌ను అందించాలి.

- పతంగె పాండు, వ్యాపారవేత్త, కోట్‌పల్లి

సమస్యలను పరిష్కరిస్తున్నాం

ఎక్కడ సమస్య వచ్చినా తక్షణమే మా సిబ్బందితో దగ్గరుండి పరిష్కరిస్తున్నాం. గాలివాన వస్తే సమస్య వస్తుంది. అక్కడక్కడ చెట్లకొమ్మలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కొమ్మలు నరికి విద్యుత్ సరఫరాను కొనసాగిస్తున్నాం. అక్కడక్కడ ఒరిగిన స్తంభాలను సరి చేసి అంతరాయం లేకుండా కరెంట్ అందిస్తున్నాం.

- రిషిప్రసాద్ విద్యుత్ ఏఈ, కోట్‌పల్లి

క్రైం కార్నర్

గుర్తుతెలియని వాహనం ఢీ.. వ్యక్తి మృతి

మూడుచింతలపల్లి, ఏప్రిల్ 29, (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన శామీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ తండాకు చెందిన ధీరావత్ దేవా(35)కు ఐదేళ్ల క్రితం మమతతో వివాహం జరిగింది. వృత్తిరీత్యా ప్లంబర్‌గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 27న దేవా ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. దీంతో చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో ఆచూకీ కోసం వెతకగా అంగన్‌వాడీ కేంద్రం ఎదుట రోడ్డు పక్కన తలకు రక్తగాయాలతో పడి ఉన్నాడు. గమనించిన కుటుంబీకులు చికిత్స నిమిత్తం 108లో ఆర్‌వీఎం ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి ఉంటుందని భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పరిస్థితి విషమించి యువకుడు..

దోమ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఓ యువకుడు మృతి చెందాడు. మండలంలోని కొండాయపల్లి గ్రామానికి చెందిన రత్నమ్మ, నర్సింహులుకు శివ(21), భానుప్రసాద్ ఇద్దరు కుమారులు. అందులో పెద్ద కుమారుడు శివ సంగారెడ్డిలోని దౌల్తాబాద్‌లో ఓ ఫార్మా కంపెనీలో ఉద్యోగం చేస్తుండగా, చిన్న కుమారుడు భానుప్రసాద్ పదో తరగతి పూర్తి చేసి ఇంటి దగ్గరే ఉంటున్నాడు. ఈ క్రమంలో శివ గత నెలలో ఇంటికి వచ్చాడు. కుటుంబ విషయంలో తల్లితో వాగ్వాదం జరిగింది. దీంతో తల్లి మందలించగా మనస్థాపానికి గురై గత నెల 31న పురుగు మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు పరిగి ఆస్పత్రికి, అక్కడి నుంచి హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆనంద్‌కుమార్ తెలిపారు.

సహకార సేవలను సద్వినియోగం చేసుకోవాలి

పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



పూడూరు, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): సహకార బ్యాంకు సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పరిగి ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పూడూరు మండల పరిధిలోని మన్నెగూడలో స్థానిక నాయకులతో కలిసి డీసీసీబీ నూతన శాఖను ప్రారంభించారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పక్కన స్పీకర్ ప్రసాద్‌కుమార్, చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి

రూ.5వేల కోట్ల పెట్టుబడి..
25 వేల ఉద్యోగాలు

(5వ పేజీ తరువాయి)

పాటు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి తదితరులు ఉన్నారు. అనంతరం ఏర్పాటు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ పారిశ్రామిక రంగంలో తెలంగాణను అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు స్థానికులు ముందుకు రావాలన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వ స్థలాల కేటాయింపుతో పాటు సబ్సిడీ అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి

వికారాబాద్ జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. జిల్లాలో వివిధ మండలాల్లో వేల ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయని, ఈ భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. అనంతగిరి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరిచేందుకు వెయ్యి కోట్లతో పనులు చేపట్టేలా ఒప్పందం కుదిరిందని చెప్పారు. జిల్లాలో రూ.600 కోట్లతో రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

గత పదేళ్లలో జరగని అభివృద్ధి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే జరుగుతోందని శాసనమండలి చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. సర్వే నెం.174, 198లలో 862 ఎకరాల స్థలం కేటాయించగా, రూ.15 వేల కోట్ల పెట్టుబడులతో కనీసం లక్ష నుంచి లక్షన్నర మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యం పెట్టుకున్నట్లు చెప్పారు. జిల్లాలో 1,909 పరిశ్రమలు స్థాపించగా, రూ.2,320 కోట్ల పెట్టుబడులు రాగా, 7,640 మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఆర్డీవో వాసుచంద్ర, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ కవిత, తహసీల్దార్ మనోహరచక్రవర్తి, ఎంపీడీవో విజయలక్ష్మీ, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

శామీర్‌పేట, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం సీఎంఆర్‌ఎఫ్ కింద అందిస్తున్న సాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. తూంకుంట మున్సిపల్‌కు చెందిన బనాల రాజేశ్వరి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకుంది. ఆమెకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.33 వేలు విలువగల చెక్కును ఆమె కుమారుడు శ్రీనివాస్‌కు మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు వెంకట్‌రెడ్డి ఉన్నారు.

పొగబెడుతున్నారు!

(5వ పేజీ తరువాయి)

దట్టమైన పొగ వ్యాపించి తీవ్ర వాయుకాలుష్యం ఏర్పడుతోంది.

ఆందోళనలో రైతులు, గీత కార్మికులు

గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో ప్రత్యేకంగా డంపింగ్ యార్డులు ఏర్పాటు చేసి చెత్తను అక్కడికే తరలించాలని నిబంధన ఉండేది. కానీ ప్రస్తుతం అలా కాకుండ ఇష్టానుసారంగా చెత్తను ఒకే దగ్గరికి తరలించి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. చెత్తను కాల్చడం వల్ల పరిసరాల్లో ఉన్న వ్యవసాయదారులు, గీతాకార్మికులు, పాడిరైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతంలో మూసీ కాలుష్యంతో బాధపడే వాళ్లు, ప్రస్తుతం కొత్తగా వాయు కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెత్తను కాల్చడం వల్ల వచ్చే పొగతో శ్వాసకోశ సంబంధిత, చర్మ వ్యాధులు వస్తుండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండ పొగ, దుర్వాసనతో గీత కార్మికులకు కల్లు విక్రయాలు సైతం కష్టంగా మారింది. అలాగే పాడిరైతులు, వ్యవసాయదారులు అటువైపు వెళ్లాలంటే జక్కుతున్నారు. అటుగా వెళ్లే వాహనదారులు సైతకు ఇబ్బందులు తప్పడం లేదు. అక్కడే హెచ్‌పీసీఎల్ సంస్థకు సంబంధించిన పైప్‌లైన్ ఉంది. ఒకవేళ పైప్‌లైనుకు మంటలు అంటుకుంటే పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు. అలాగే మంటల వల్ల వంతెనకు సైతం ప్రమాదం వాటిల్లుతుందంటున్నారు. ఇప్పడికైనా కొర్రెముల మూసీ నది వద్ద చెత్త డంప్ చేయడం నిలిపివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు చెత్త తరలింపు ఆపకపోతే ఉద్యమిస్తామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

అధికారులు చర్యలు చేపట్టాలి



చెత్తను కొర్రెముల మూసీనది వద్దకు తరలించి కాల్చుతున్నారు. చెత్త కింద హెచ్‌పీసీఎల్ పైప్‌లైన్ ఉంది. పైప్‌లైన్‌కు మంటలుంటుకుంటే తీవ్ర నష్టం జరుగుతుంది. పొగ, దుర్వాసనతో రోగాల బారిన పడుతున్నాం. సమీపంలోని మా పొలానికి వెళ్లాలంటే భయం వేస్తోంది.

-మాటూరి రవి, స్థానికుడు

జవహర్‌నగర్‌కు తరలిస్తున్నాం



పోచారం మున్సిపాలిటీ పరిధి నుంచి కొర్రెములకు తరలించిన చెత్తను జవహర్‌నగర్ డంపింగ్ యార్డుకు తరలిస్తున్నాం. ఇక్కడ చెత్తను కాల్చడం లేదు. ఇబ్బందులు కలుగకుండా చూస్తున్నాం.

-వీరారెడ్డి, మున్సిపల్ కమిషనర్, పోచారం

ఇందిరమ్మ ఇళ్లపై ఇంటింటి విచారణ



విచారణ చేస్తున్న మున్సిపల్ అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు

శామీర్‌పేట, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): తూంకుంట మున్సిపల్‌లోని 6వ వార్డులో సోమవారం రాత్రి మున్సిపల్ అధికారులు, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు విచారణ చేపట్టారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి స్థితిగతులను పరిశీలించారు. పారదర్శకంగా విచారణ జరుపుతున్నామని అధికారులు తెలిపారు.

ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నదానం

శామీర్‌పేట, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): శామీర్‌పేటలోని శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో అల్వాల్‌కు చెందిన మంచాల రవీందర్-రమాదేవి దంపతులు, వారి కుటుంబ సభ్యులు భక్తులకు అన్నదానం చేశారు. వంటిమామిడికి చెందిన కరుణాకర్, బొల్లారం బజార్‌కుచెందిన గీత కూరగాయలు అందజేశారు.

రైతులకు స్ప్రింక్లర్లు పంపిణీ



స్ప్రింక్లర్లు పంపిణీ చేస్తున్న అధికారులు, నాయకులు

దుద్యాల, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులకు సబ్సిడీపై మంజూరైన తుంపర సేద్యం పరికరాలను ఎంపీడీవో మహేశ్‌కుమార్, హార్టికల్చర్ అధికారి సురేంద్రనాథ్ పంపిణీ చేశారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 39 మంది రైతలకు స్ప్రింక్లర్లను అందజేశారు. కార్యక్రమంలో కొడంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకారం వేణుగోపాల్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు వెంకటయ్య, ఎంపీవో సత్యనారాయణ, కృష్ణ, శ్రీశైలంగౌడ్, ఖాజా, డైరెక్టర్లు వెంకటయ్యగౌడ్, ఖలీల్ పాషా, జైన్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్

రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు

యాలాల, ఏప్రిల్ 29, (ఆంధ్రజ్యోతి): రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. తహసీల్దార్ అంజయ్య, పాండుగౌడ్, యాదప్ప, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సపరివార వేడుకలు

కీసర, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): నాగారం మున్సిపల్ పరిధిలోని రాంపల్లి దాయరలోని జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో సకుటుంబ సపరివార వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపల్ సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలో మంగళవారం సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొని సహపంక్తి భోజనం చేశారు.

బాధితులకు ఆర్థికసాయం అందజేత

యాలాల, ఏప్రిల్ 29, (ఆంధ్రజ్యోతి): మెటబోలిక్ డిజార్డర్‌తో బాధపడుతున్న బాలుడి చికిత్సకు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సోదరుడు, ఆర్‌బీవీఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి ఆర్థికసాయమందించారు. ఏడు నెలల బాలుడు ఉత్కర్ష్ మెటబోలిక్ డిజార్డర్‌తో బాధపడుతున్నాడు. తల్లిదండ్రులు ఆర్థికసాయం కోసం ఎదురుచూస్తుండగా శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం రూ.50 వేల విలువగల చెక్కును బాలుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో లెక్చరర్ పర్యాద రామకృష్ణ, లోకేష్ కుమార్, చందు తదితరులు ఉన్నారు.

తాండూరు: అరుదైన కాలేయ వ్యాధితో బాధపడుతున్న పది నెలల చిన్నారి వశిష్ట చికిత్స నిమిత్తం ఆర్బీవీఎల్ సీఈఓ శ్రీనివాస్‌రెడ్డి పిలుపుతో ఉద్యోగులు ఒక్క రోజు వేతనం రూ.లక్ష పాప చికిత్స కోసం సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు.

కీసర రూరల్: నాగారం మున్సిపాలిటీకి చెందిన కిషోర్‌కు మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, మరి కొంత మంది నాయకులు కలిసి ఆపన్నహస్తం అందించారు. కిషోర్‌కు షుగర్ వ్యాధి విషమించటంతో వైద్యులు కాలి బొటనవేలును తొలగించారు. మంగళవారం బాధితుడి వద్దకు వెళ్లి పరామర్శించిన కిషోర్ రూ.10వేలు, మాజీ కౌన్సిలర్ రూ.10 వేలు, మాజీ వైస్‌చైర్మన్ మల్లేష్‌యాదవ్, రాహుల్ చారి ఒక్కొక్కరు రూ.5వేలు అందజేశారు.

సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి

కోట్‌పల్లి, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కిరాణ షాపుల యజమానులు, ఫర్టిలైజర్, మెడికల్ షాపులు, ఇళ్ల ముందు సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ గఫర్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఉన్న అన్ని రకాల వ్యాపారస్తులకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని కోరారు. త్వరలో పోలీస్ స్టేషన్‌లో కూడా ఏర్పాటు చేస్తామన్నారు.

'ఉద్దేశపూర్వకంగానే గొడవ చేశారు'

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): హాస్టల్ వార్డెన్ విద్యార్థినుల ఫొటోలు, వీడియోలు తీసి ఇతరులకు పంపించారనడంలో వాస్తవం లేదని విజ్ఞాన భారతీ ఇంజినీ రింగ్ కళాశాల ప్రిన్సిపాల్ వీవీఎస్ శ్రీనివాస్ తెలిపారు. కళాశాలలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. కొందరు ప్రైవేటు వ్యక్తులు కావాలనే కళాశాల పేరును అప్రతిష్టపాలు చేశారని ఆరోపించారు. ఈ ఘటనపై మహిళా కమిషన్ ప్రతినిధులు విద్యార్థినులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారన్నారు. వార్డెన్ ఫోన్‌లో ఎలాంటి ఫొటోలు, వీడియోలు లేవని నిర్ధారించినట్లు తెలిపారు.

రామలింగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు



రామలింగేశ్వరుడి సేవలో కాంగ్రెస్ నాయకులు

కీసర, ఏప్రిల్29(ఆంధ్రజ్యోతి): కీసరగుట్ట రామలింగేశ్వర స్వామిని జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్‌భాను మంగళవారం దర్శించుకున్నారు. గర్భాలయంలోని మూలవిరాట్‌కు మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. అర్చకులు ఆయనకు స్వామి వారి ఆశీర్వచనలు, తీర్థ ప్రసాదములు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మ, ఈవో సుధాకర్‌రెడ్డి, ఫౌండర్ ట్రస్ట్ సభ్యులు, ట్రస్ట్ బోర్డు సభ్యులు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిరి శివ చరణ్‌రెడ్డి, ఉపాధ్యక్షులు పొన్నం తరుణ్ గౌడ్, అభిలాష్, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్, క్రాంతి, మండల యువజన అధ్యక్షుడు వినోద్, ప్రధాన కార్యదర్శి వెంకట్‌చారి పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణకు తరలిరావాలి

నవాబుపేట, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): వికారాబాద్‌లో మే 7న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ ఉంటుందని విగ్రహ కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం నవాబుపేటలో పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమానికి అంబేడ్కర్‌వాదులు, ప్రజాప్రతినిధులు, మేధావులు, యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. కమిటీ సభ్యులు పవన్‌కుమార్, నర్సింహులు, రత్నం, నర్సింగ్‌రావు, శ్రీనివాస్, మన్సూర్ పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యంగా..

(5వ పేజీ తరువాయి)

డీఆర్‌పీలు జిల్లాలో స్కూల్ అసిస్టెంట్లు, ఎస్‌జీటీలకు శిక్షణ ఇస్తారు. ఈనెల 30 వరకు జిల్లా, మండలాల పరిధిలో రిసోర్స్ పర్సన్ల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసి ఎస్‌సీఈఆర్టీకి జాబితా పంపించనున్నారు.

గతంలో కంటే భిన్నంగా..

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నారు. విద్యార్థుల చదువుల తీరును అధ్యయనం చేసేందుకు నిర్వహించే నేషనల్ ఆచీవ్‌మెంట్ సర్వేతో పాటు వివిధ సర్వేల్లో ప్రాథమిక, ఉన్నత స్థాయి విద్యార్థులు పలు అంశాల్లో వెనకబడినట్లు ప్రభుత్వం గుర్తించింది. జిల్లాలో 776 ప్రాథమిక, 116 ప్రాథమికోన్నత, 176 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో 76,408 మంది విద్యార్థులున్నారు. అలాగే 4,648 మంది ఉపాధ్యాయులు పని చేయాల్సి ఉండగా, ప్రస్తుతం 4,212 మంది ఉన్నారు. కరోనా మహమ్మారి మిగిల్చిన అభ్యసన లోటును పూరించేందుకు ఉపాధ్యాయులు అనేక ప్రయత్నాలు చేస్తున్నా ఆశించిన ఫలితాలు రావడం లేదనేది అందరికీ తెలిసిందే. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివిధ బోధనా పద్ధతులను వినియోగిస్తున్నప్పటికీ ప్రాథమిక స్థాయిలో ధారాళంగా చదవడం, అవగాహన చేసుకోవడం, సొంతంగా రాయడం, చతుర్విత ప్రక్రియలు చేయడంలో కొందరు విద్యార్థులు వెనకబడి పోతున్నారని అధికారులు గమనించారు. అదే విధంగా ఉన్నత స్థాయిలో ఆయా తరగతుల్లో విద్యార్థులు విషయం అర్థం చేసుకుని సొంతంగా రాయడం, చదవడం, అభ్యసన ఫలితాల సాధనలో విద్యార్థులు వెనకబడి ఉన్నట్లు పలు సర్వేల్లో తేలింది. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులకు వేసవి సెలవుల్లో సంబంధిత సబ్జెక్టుల్లో శిక్షణా తరగతులు నిర్వహించాలని విద్యా శాఖ నిర్ణయించింది.

అధ్యయనానికి ఇతర రాష్ట్రాలకు బృందాలు

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో కొందరికి చదవడం, రాయడంలో కనీస ప్రమాణాలు కనిపించకపోవడం గమనార్హం. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నా.. ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవడంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించడానికి విద్యా శాఖ దిద్దుబాటు చర్యలకు సిద్ధమైంది. విద్యార్థులు కనీసం చదవడం, రాయడంలో పట్టు సాధించే విధంగా చూడాలని విద్యా శాఖ ఆశిస్తోంది. ఉపాధ్యాయులు విద్యార్థుల స్థాయిని గుర్తించి, వెనకబడిన విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించేలా శిక్షణ ఇవ్వనున్నారు. మారుతున్న బోధనా పద్ధతులను అనుసరించడం, సిలబస్‌లో మార్పులను అవగతం చేసుకోవడంతో పాటు సాంకేతిక విద్యా విధానాలపై కూడా శిక్షణ ఇవ్వనున్నారు. ఇటీవల విద్యా బోధన విధానాలపై అధ్యయనం చేసేందుకు అధికారులు, నిపుణులతో ఏర్పాటైన బృందాలను విద్యాశాఖ అధికారులు ఢిల్లీ, కేరళ, మహారాష్ట్రలకు పంపించారు. ఆ రాష్ట్రాల్లో అనుసరిస్తున్న బోధనా విధానాలను మన వద్ద కూడా అనుసరించాలని నిర్ణయించారు. దీంట్లో భాగంగానే ముందుగా బోధనా సామర్థ్యాన్ని పెంపొందించే విధంగా ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నారు.

మే 20 నుంచి ఎస్ఏ, ఎస్జీటీలకు

రాష్ట్ర రిసోర్స్ పర్సన్లుగా ఎంపికైన ఉపాధ్యాయులకు అయిదు రోజుల పాటు శిక్షణ ఇస్తారు. మే 5 నుంచి 9వ తేదీ వరకు ఎస్ఆర్పీలకు శిక్షణ ఇవ్వనున్నారు. మండల రిసోర్స్ పర్సన్లకు మే 13 నుంచి 17వ తేదీ వరకు శిక్షణ ఇవ్వనుండగా, వారు 20 నుంచి 24వ తేదీ వరకు స్కూల్ అసిస్టెంట్లకు, ఎస్జీటీలకు శిక్షణ ఇస్తారు.